మూర్తులు ముసల్మానుల మసీదులకు సోపానముల క్రింద వేయబడెనని వర్తిల్లుచున్నవి! ఆహా! జ్యోతిర్మయులును పవిత్రతాపసులగు నార్యలలనామణులు లీ పిశాచముల భయమున అంతఃపురములనుండి బయటకు రాకాలకుండిరి. యవనుల యుద్దేశము పురుషుల యుగ్రతానుఖంబుల గొఱకే స్త్రీజాతి యుద్భవించినదని తెలియవచ్చుచున్నది! అక్కటా! భారతభూమి ఒక్క అరణ్యమైపోయెను గదా. కృషీవలులు పొలములు కేగుటకు ఝడియుచుండిరి. వారిల్లు వాకిళ్లు బిగించుకొని ఆవుల నెద్దులను దాచుకొని నేలమీఁదపడి యేడ్చుచుండిరి కారణమేమి? గోమాంసము తినినగాని యీ యవనుల జఠరాగ్ని పరితృప్తి నొందదట!

ఒకనాడు ఔరంగజేబుచక్రవర్తి తన జుమ్మామసీదుయొక్క అరుగుపై నిల్చి కన్నులు మూసి నమాజు చదువుచుండెను. ఆయనకు వేనుక చెలికాడు అఫ్జులుఖాను ఆయన వెనుక నిలిచి సరిగ నాయనవలెనే నమాజు చేయుచుండెను. కొంతసేపటికి నమాజు సమాప్తిమాయెను ఔరంగజేబు అచ్చటినుండి వెడలి ప్రక్కనున్న స్ఫటికనిర్మిత చతురశ్రవేదికపై మోకాళ్లపై నానిని కొంతసేపు జేతులు జోడించుకొని కన్నులు మూసికొని యుండెను. అటుపిన్మట కొంతసేపటి కాయన కన్నులు దెరచెను.

వెంటనే అఫ్జుల్‌ఖాను చేతిలో నొక చిత్రపటముపట్టుకొని ప్రమోక్క వంగి సలాము చేసి పాదుశాహా యెదుట నిలువఁబడెను

చక్రవర్తి—అఫ్జుల్‌ఖాన్, నేడేమి సమాచారము? కురానునరీపున కవమానము సల్పి నే డెవ్వరైన కాఫరు సీ కాగ్రహపాత్రు డయ్యెనా? చెప్పు—అ దెవ్వరి చిత్రపటము?

అఫ్జుల్—ఇది యీ గుజ్జపునవారు కుంకమొగం మొక్కజొన్న కూటిగాడు సిపాయిసాలా కాఫరుగాడి పాతచిత్రపటము. ఇదిగో చిత్త

అక్బరు మనమునఁ జింతించుచు మెల్లమెల్లగా చక్రవర్తి సముఖము నుండి వెడలి పోయెను ఆతఁడు రాజ భవనమునుండి బయలు వెడలి యెవ్వరినో వెదకుచుండెను. చాలదూర మట్లు వెదకివెదకి కొంత తడవున కొక్కఁడును ముసల్మాను సైన్యమున్నచోటికి చేరుకొనెను. అక్కడ ప్రౌఢవయస్కుఁడగు ముసల్మాను వ్యక్తి యొక్కఁడు ఒంటరిగ నిల్చి దూరమున నున్న రాజపుత్రసైన్యమును దానిచుట్టు ముట్టియున్న మొగలు సైన్యమును జూచుచుండెను. రాఠోరు సైన్య మావేశ మెక్కియుండెను. వారి నిరోధింప ముసల్మాను సైన్యము పెనుగులాడుచుండెను. ఈ దృశ్యమును కౌతూహలపూర్వకముగా పై జెప్పిన మనుష్యుడు తదేకదృష్టితోపోయి జూచుచుండెను. అక్బరు తిన్నగా వాని యొద్దకుపోయి మెల్లనికంఠముతో, "శంశేరాలీ ఇక్క డొంటరిగ నేమి చూచుచుంటివి!"

శంశేరాలీ ప్రక్కకు తిరిగి చూచెను. అంత నెదుట నక్బరు ప్రత్యక్షమాయెను. వెంటనే యాతఁడు వంగి సలాముచేసి యిట్లనెను. 'మహారాజకుమారా! ఈ గులాము వాని యపరాధము క్షమింపుడు. తమ రిచ్చటకు వచ్చుటింతవఱ కెఱుగలేకపోతిని. నే నింతవఱకు చూచుచున్న దృశ్యమువలన మైమరచి యుంటిని. ఈ రాఠోరు వీరుల భీమగర్జనములు విని యిచ్చటకు చూడవచ్చితిని. మొగలు సేనలు రాఠోరు శిబిరమును ముట్టడించినవి. రాఠోరు వీరులు తమ దీర్ఘకరవాలములను త్రిప్పుకొనుచు గంతులు వేయుచుండిరి. అటుపిమ్మట జరిగిన దంతకంటె భీషణతరము. దానిఁ గన నా గుండెల రక్తమెండి పోయినది. కన్నులారఁ గాంచితిని. రాఠోరు రమణీమణు లెందరో భస్మమాత్రమై పోయిరి గదా. వారందఱును వారితోడఁబుట్టిన వారును భార్యలును పిల్లలును గావచ్చును. వారి భస్మమును వా పాడిని, గట్టుకొనుటకు సిద్ధమైరి కదా. వారి కరుణామయాక్రంద

దున్నధూళిని శిరమునదాల్చి కన్నులవెంట నీరు బొటబొట గార్చుచు సంబాలికను కౌగలించుకొని ముమ్మారు ముద్దు బెట్టుకొనెను.

## ౬

### రాజపుత్ర వీరమాత

అనతికాలములోనే రాఠోరు సేనాపతి దుర్గాదాసు సమస్త రాజపుత్ర స్థానములోను రణభేరి చాటింపించెను. వెంటనే సమస్తరాజవంశీయులును ఆరావలీపర్వతములమీదకువచ్చి దుర్గాదాసుతోఁ గలియుచుండిరి. కాని రాజకులశ్రేష్ఠుఁడగు మేవాడ రాజనరేంద్రుఁడు మాత్రము ఈమాతృమందిరమున మహావ్రతములోఁ గలియుటకు రాలేదు. అందఱునుగలిసి రాణాకు చాలజాలికరమును వినయపూర్ణము నగు ప్రార్థనపత్ర మంపిరి. ఇట్టి యాపత్సమయమున రాజపుత్రస్థానము యొక్క దుఃఖమునుగూర్చి రాణాకేమియు విచారములేకుండుటకును జూచి రాజులెల్లగను దుఃఖితులును, విస్మితులునై కారణమరయుటకు ఉదయపూరు రాజభవనమునయున్న కమలాదేవియొద్దకు దూత నంపిరి. దూతయొక్క కరుణామయవాక్కులకు రాణియొక్క గుండె పగిలిపోయెను. దూత వెడలిపోయిన తరువాత నామె తన కుమారుఁ డగు అమరసింహునిఁ బిలిపించెను.

అమరసింహుఁడు తల్లి ముందర నిలుఁబడి యిట్లడిగెను,—'అమ్మా! నన్నెందుకు బిలిపించితివి? అది యేమమ్మా! నీ వెందు కేడ్చుచున్నావమ్మా! ఏమి యాపద సంభవించినది?'

మహారాణీ కర్ణావతి యింకను ఏడ్చుచు నిట్లనెను, 'అయ్యో!

రించుకొని నృత్యము సేయుచున్నది. అట్లైన నిది స్వప్నముకాదు. సత్యమేనా!

రమణి—లెమ్ము లెమ్ము. ఇంక నిద్రింపగూడదు. ఏమిరా! ఈకంఠ ధ్వని యానిద్రలో విన్న మధురకోమల మనోహరగీతముయొక్క కంఠ స్వరమే. కృషీవలుఁడు చకితుఁడై యాకస్మికముగ దిగ్గునఁగొని లేచి నిలువఁబడెను

రమణి—మీవద్ద ఖడ్గము గలదా?

నిద్రనుండి యప్పుడే లేచిన యువకుఁ డాప్రశ్నకు మిగుల విస్మితుఁడ వయ్యెను. అందుచే నామె కేమి చెప్పుటకును తోచక నిర్ఘాంతపోయి మాటాడ నారంభించెను.

అనంగతి కనిపెట్టి యా సుందరాంగి జవాబు వచ్చునేమోయని కొంతతడవు వేచియుండెను. అప్పటికిని వల్ల చిన్నపడి యా యువకు డూరకున్నందున నామె తిరిగి యిట్లు ప్రశ్నించెను,—'మీవద్ద ఖడ్గమున్నదా? హృదయమున సాహసమున్నదా? బాహువులం బరాక్రమమున్నదా? నాళముల నాడ్యల రక్తము పారుచున్నదా? మనసున స్వర్గాదపిగరీయసి యను జన్మభూమిమీద గౌరవ మంటి యున్నదా? మాటలాడ రేమి?'

కృషీ—ఉన్నది.

రమణి— అట్లైన నా వెంటరమ్ము.

కృషీవలుఁడు మంత్రముగ్ధుఁడైన ట్లాతరుణీమణి వెంటవెంట నడచి పోయెను.

ఆ సుందరాంగి శీఘ్రముగా నడచి కొంచెముసేపటిలో మసీదు దగ్గరకువచ్చి చేరి యాకృషీవలునితో నిట్లనెను,—'మీ రొక్క క్షణకాల మిచ్చట వేచియుండుడు. నే నిప్పుడే తిరిగివచ్చెదను.'

యువతి మసీదులోని కరిగెను. కృషీవలుఁడును అచ్చట విశేషము

నేపటికి తరుణ అరుణమూర్తి యగు నొక కృషీవల యువకుఁ డీయుద్ధ మునవచ్చి కలుసుకొనెను—ఇది యేమియాశ్చర్యము! సరిగా నిదియే సమయమున నొక్క భూతము గావించిన ముసల్మాను ఫకీరు కూడ నొక్క దీర్ఘకరవాలమును గైకొని 'అల్లాహో అక్బర్' అని కేకలువేయుచు దశదిశలను మారుమ్రోగించుచు హిందువులకు ముందున వచ్చినిలువఁబడి వారికి సహాయమొనరించుచు మహమ్మదీయుల చెండాడ నారంభించెను.

## ౬

### మనుష్యుడా లేక భూతమా!

"ముసల్మానెప్పుడైనఁ గాఫరులతోఁ గలిసి ముసల్మానులతోఁ బోరాడునా? ఎన్నటికిని సేయఁడు కాఁబట్టి ఇది యేదో యొక్క భూతమో."

'అది భూతమగుటకు సందేహమేమియును లేదు—కాని ఒక సంగతి మాత్రము బోధపడకున్నది హిందువులయొక్క భూతము ముసల్మాను ఫకీరు వేషమును ధరించి 'అల్లాహో' 'అల్లాహో' అని యెందుకు కేకలు పెట్టును? ఇట్టి భూతములు రెండుమూడు వచ్చి హిందువులకు సాయముచేసిన యెడల నిక మహమ్మదీయుల పని పట్టినదే.'

"అయినదేమో అయినది. ఇప్పుడు భూతమేదో అంతర్హితమైనది. ఇక పద—ఒక్క సారి మన సేనాపతి ఏమైనాడో చూచి వత్తము. అడుగో చూడు. ఆవచ్చేవాడే నేమో—

చావు తప్పి పాఱివచ్చిన నల్గురు ముసల్మాను భటులు కొంత

మంత్రులయ్యును ఇంతమాత్రము తెలుసుకొనలేక పోయిరి. మీరు మొదటినుండియు గుండెలలో భయముతోఁ గుందుచుండిరి. వాడు మనిషి కాడు దయ్యమనియే యుండిరి. అందుచే ముసల్మానుఁ డెవ్వడును అసలు పోట్లాడనే లేదు. ఆ భూతమును భయమువల్లనే మాకీరోజు సర్వనాశనమైనది. కానియెడల హిందువులతో ముసల్మానులకెన్నఁడైన సమయము దొరుకునా? జగడమే కాదు వినడమును లేదు. ఈ గాను శరీరమంతా నరికివేసినారా యేమి ఈ రోజున!

మెల్లమెల్లగ అఫ్జుల్‌ఖాను కన్నులను వేసిపోని భయముచే ముసల్మానులు లోఁగిలిఁ జేరుచు నిజముగాఁ దలచుకొనిన జయమే యయ్యెడిదనియు బోధించెను అంత వారలు 'ఇప్పుడు యజమానుల యాజ్ఞయేమి?' అని యడిగిరి.

అఫ్జుల్‌ఖాను సంతుష్టుఁడై యిట్లనెను,—'ఎంత సిగ్గుచాట్లపని! ఈ రోజు మనకు జయము కాక దెబ్బలుగా దన్నుకొంటిమి. ఈ సంగతి నెవ్వరికిని జెప్పకుఁడు. అందఱితోను మేము పాతికమంది ముసల్మానులును అయిదువందలమంది ఆయుధపాణులగు హిందువులు వచ్చి పడిరని చెప్పుఁడి. ముసల్మానులు కొందఱు చచ్చిపోయిరి గాని హిందువులలో చచ్చిపోయినవారికి లెక్కలేదు. మఱియొక సంగతి! ఈరోజున నీ ఫకీరును వాని మువ్వురు హిందువులను దగినట్లు శిక్షింపకపోయిన మన పరువు దక్కదు. ఈ యుద్ధక్షేత్రమునకు అర్ధకోసు దూరమున నదీతీరమున నొక ప్రాతమసీదున్నది. ఆ ఫకీ రామసీదులో నుండును. ఆముగ్గురు హిందువులు ఫకీరుతోఁగూడ మసీదుకు వెళ్ళియుండవచ్చును. మీరు గుప్పచుప్పగా వారిపోకడలు గనిపెట్టియుండుఁడు. నే నిప్పుడు బాదుశాహ యొద్దకు పోయి యీ యవమానమునకు తగిన ప్రతిక్రియ నొనర్చుట కాలోచించెదను. శీఘ్రములోనే మీరు చూడఁగలరు. సమస్త హిందూ

ఇప్పుడు తమ యాజ్ఞయొకలో అట్లు చేసెదను.

ఫకీరు—వీరు నీసంగతెవ్వరికిని దెలియకుండనుం డెదరు. రారోరు వీరా, దుర్గాదాసు! ఈనసంగతి వినిన మీరు విస్మితులును ఆనందితులు నయ్యెదరు ఈయన మేవాడాధిపతి మహారాణావారి పుత్రుఁడు. కుమారరాణా అమరసింగు

దుర్గాదాసు సంతోషముచేఁ బరవశుఁడై కృషీవలవేషధారియగు రాజకుమారుని కంఠమును గౌగలించుకొని ఇట్లనెను,— నేను మీకు సదా దాసుఁడను. మీసంగతి నాతో చెప్పుట కింత సందేహింప నేల? నేఁడు నాజీవితము ధన్యము! మీరు నాతో దయసేయుఁడు. అచ్చట పూర్ణచంద్రుఁడున జూడఁగలరు. యోధపూరు రాజమహిషి యొక్క నూతన వసంతమందిరములో నసంఖ్య నిరుల కిరణాలంబులు దమ యొంటలనుండి బయల్వెడలి ప్రకాశించుచున్నవి. ఇప్పుడొక్క సారినాతో మసీదులోనికి రమ్ము. మహారాణికి మిమ్మెరింగించెదను.

అమరసింహు—జోధపురరాణి నన్ను మామువేషమునందు నానవాలు పట్టఁగలదు. ఆమెతో ముందుగాఁ జెప్పి నన్నింకెవరికిని తెలియఁజెప్పవద్దని ప్రార్థింపుడు. మంచిది నడువుఁడు, ఆమె దర్శనము సేతము.

దుర్గాదాసు కృషీవలవేషధారి యమరసింహుని చేయిఁబట్టుకొని మసీదులోనికి తీసుకొనిపోయెను. మసీదుమధ్య నొక్క యంగణ ముండెను. అందు అడవిపువ్వుల చెట్లు పెరుగుచుండెను. బహుశః ముందు మంచి పువ్వుల చెట్లిందుండి యుండవచ్చును. కాని యవి యన్నియు నిప్పుడు చచ్చిపోయి వానిస్థానమున నడవిపువ్వుల చెట్లు బయలుదేరెను. మసీదు చాల సుందరముగానే యుండెను. ఈతోట యందు ఇద్దఱు రమణీగణులు నిలిచియుండిరి.

దుర్గాదాసు—'వీర బాలకా! మీయెదుట యోధపురమహారాణి

పోవుట మంచిదైయుండెను. ఈకన్యక నే నెవ్వరో యాయువకు తెలు
పను. కడచిన రాత్రిమన మందిరములో నాయన అంబర రాజ
కుమారి అంబాలికను జూచి నన్నునూ నేను రహస్యముగ పొంచి
యుండి జరిగిన వృత్తాంతమంతను గనిపెట్టియుంటిని. పిమ్మట రాజ
కుమారితో మాటలలో నన్నియు నెఱిగితిని. ఆయన చిన్నతన
ములో నొకనాడు రాకుమారి అంబాలికను రాజ సముద్రతీరమున
గాంచెనట—ఆనాటినుండియు నంబాలికపై ప్రేమచే మోహితుండై
యుండెను అంబాలిక యంతవఱకు కాయ నెవ్వరో గ్రహింపలేదు.
ఆయన నిజముగా మేవాడదేశములో నొక [illegible]డై యే
యూమె అభిప్రాయము. నా హృదయములో గూడనొక క్రొత్త
యాలోచన సంచరింపఁ బ్రారంభించెను. నాకటి గడియు మ్లేచ్ఛ
సంహారము గావించు నాశ నాహృదయమునందు క్రొత్త చిగురు
లెత్తుచున్నది. తండ్రిగారిపై కత్తి యెత్తిన వసి సంహరించు
సంకల్పము నాయందు ననుమానించుచున్నను'

'బాలికనగు నా ప్రగల్భములను క్షమింపుడు. వీరుల హృదయ
ములు తాము వలచిన స్త్రీలపై ప్రేమచే నున్మత్తములై యసాధ్య
కార్యములను గూడ సాధించును గదా యవనయుద్ధములో జయ
మొందినచో వారి ప్రేమవాంఛలు సఫలత నొందును. వారోడింగ
లేని, ఈ యార్యావర్తమంతయు ముసల్మానుల రక్తములో తడిసి
పోవుటను మీరు శీఘ్రములోనే జూడగలరు. భారతదేశమునుండి
శత్రువులు పాఱిపోయెదరు. నేటి మీరా పైశాచికలీల ఆర్య జాతి
యొక్క విజయోత్సవములోనికి మాఱిపోవును. ఆ సమయమున
నో దేవా! ఆహిందువుల విజయోత్సవసమయమున మహాదేవా! ఈ
యవనధ్వంసకారియగు వీరయువకునితో త్రిలోకసుందరి అంబరరాజ
కుమారికి వివాహమగుటను గన్నులారఁ గాంచి ధన్యురాల నయ్యెదను."

ఫకీరు పరమార్ద్రచిత్తుఁడై,—'కుమారీ! ఈ కఠోరసాధనయందు నీ హృదయమును నీవు రక్షించుకొనఁగలవా?' అని యడిగెను.

విలాసకుమారి కన్నుల నుండి నీరు గారుచుండఁ బల్కెను.— తమ శిష్యురాలనై యుండి యాంతరమాత్రము నిగ్రహమును జూపలేనా? తమ చిన్ననాఁటనుండి యిచ్చిన శిక్ష వ్యర్థమగునా? ఆశీర్వాదము మాత్రము, దేవా ఆయాశీర్వాదబలముచే నా హృదయమును మీ మహామంత్రశక్తికి నుంచెదను గాక! అపరాజితీదేవి యిక్కడనుండి తమ మాతృమందిరమునకుఁ బోఁగ సిద్ధపడుచున్నది. ఆజ్ఞ యొసంగుము. నీలాశ్వము నెక్కి యా రాజపుత్రినిఁ జేర్చి వారి వెంట నేనుగూడ నరిగెదను. కొన్నిదినములైన పిమ్మట మీవద్దకు తిరిగి వచ్చెదను.'

విలాసకుమారి ఫకీరునకు నమస్కరించి యచటినుండి వెడలి పోయెను. అట్లు సాయంసంధ్యలో నెప్పుడప్పుడెల్ల నాయన కొక్క మాట యామెను గుర్తించి జ్ఞాపకము వచ్చుచుండెడిది. అట్టియెడ నమస్కరించునపుడు ఫకీరామె నెల్లప్పుడును దీవించుచుండెడివాఁడు. నేఁ డేలకో యాశీర్వదించుటయందు సంకోచించెను!

## ౧౨

శరత్కాలము. శుక్లపక్షరాత్రి వేగుచున్నది. చంద్రుఁడు రాత్రియంతయుఁ బరువెత్తుటచే నలసి కునుకుపట్టి తూలి యాకాశమువీఁద నుండి క్రిందపడి యుండవచ్చునని యనుకొందును. ఈసమయమున నొక కొండనానువున నిరుకైన త్రోవప్రక్క దుర్గాదాసు పడుకొని నిద్రబోవుచుండెను ఆయన ప్రక్క నా కృషీవల యువకుఁడు కూడ పడుకొనియుండెను. కాని నిద్రపోవుటలేదు. ఆయన మనసులో నేవిచారముండెనో తెలియరాదు. కొంచెము

దూరములో రాణీయరుంధతీదేవియు నామెప్రక్క రాజకుమారి బింబాలికయు నామెప్రక్క విలాసకుమారియు నేలమీద పండుకొని యుండిరి. అరుంధతీదేవి బాగుగా నిద్రపోవుచుండెను. కాని రాజకుమారి అంబాలిక చాల యలసియు కను మేలుకొనియే యుండెను. చంద్రు డస్తమించిపోయినప్పటికిని ఆమె యాకాశమే చూచుచుండెను కారణమేమో తెలియదు. ఆమెకు తనకువలెనే కంటికి కునుకుపట్టలేదని కృషీవలునకేమియు దెలియదు.

అంత నరాత్తుగా దగ్గఱలో చాల గుఱ్ఱముల గిట్టలచప్పుళ్ళు వినవచ్చెను. కృషీవలుడు చప్పున కన్నులుదెరచి మేలుకొనియున్న మొలలోనిత్తిని బయటకులాగి నిలువబడెను పిమ్మట వెంటనే దుర్గాదాసును సంబోధించి యిట్లుచెప్పెను—'వివరా' ఖడ్గమును పైకెత్తుము. ఆలస్యముచేసిన ప్రయోజనములేదు. అదుగో చూడు. ఎదుట శత్రుసైన్య మెంత నిలిచబడియున్నదో—

దుర్గాదాసు లేచి కొంచెము దూరములో గుఱ్ఱపుసైన్యము తమవైపు వచ్చుచున్న దనుచు నిట్లనెను—మనము ముగ్గురము మాత్రమే యున్నాము. ఈ శత్రువులకు రక్తదాహము చాలయున్నది. సందేహములేదు. కాని రాణిమహిషిని రాజకుమారిని చివఱ కెవ్వరు రక్షింపగలరు?

కృషీవలుడు 'త్రోవచాల నేలాముఖముగానున్నది. ఇంత యింక సిపాయిలును నన్నొక్కక్రిందనైన త్రోసికొనిరాగలరని నాకు తోచదు. మీరు రాజకుమారి, రాజమహిషి, ఈస్త్రీని వెంట దీసుకొని ముందుకు సాగిపొండు. నేనింతవఱకు వచ్చుటనే నిలిచియుండి శత్రువు నడ్డగించెదను.

దుర్గాదాసు—తమ్ముడా! లెస్స నాలోచించితివి అంతవఱకు మన మిద్దఱమును మనయిష్టానుసారము శత్రువుల రక్తమును గ్రోలు

అఫ్జుల్‌ఖాను చేతులు జోడించి యిట్లు మనవిచేసుకొనెను,— 'ఇందుకు ఫకీరే స్వయముగ సర్బాగులోఁ జెప్పఁగలఁడు. ఆతనిచే యడుగనచ్చును.'

ఔరంగజేబు చిరునవ్వు నవ్వుచు ఫకీరుదెసఁ జూచుచు నిట్లు ప్రశ్నించెను,—'నన్నెరుగుదువా? దయచేసి యిందుకు రమ్ము.' ఈమునసర్గమున సభామండపము యెదుట నిలువఁబడి ఫకీరుయొక్క నేత్ర నామము లనన్నియుఁ జెప్పి శేఖరులకొరకైన నొంటరిగాఁ బోడు.

ఫకీరు ముందుకువచ్చి, చక్రవర్తియొక్క సింహాసనమునకు నెదుట నిలువఁబడెను. సభాసదు లాతని సుందరమును తేజోమయమునగు రూపమును జూచిరి. ఆయన దీర్ఘమగు గడ్డము నాభిపర్యంతము వ్రేలాడుచుండెను. గడ్డమును మీసములును బూర్తిగ తెల్లవడియుండెను. కన్నులయందు నొక అపూర్వజ్యోతి బయల్వెడలుచుండెను. విశాలమైన ఫాలముఁజూడ నాయన మేధాశక్తి బోధపడుచుండెను. ఫకీరు తన జ్యోతిర్మయనేత్రములతో నొక్కసారి సభామండపమును కలయఁజూచి రెండు భుజాదండములను బైకెత్తి యిట్లుపన్యసించెను,—'భారత సమ్రాట్సభాసదులారా! ఆలకింపుడు. సేనాపతి యఫ్జుల్‌ఖానుయొక్క మనస్థితియుఁ బూర్తిగ సత్యము. ఎనుబది సంవత్సరములు మహాత్మా మహమ్మదులవారి ఉపదేశములను జదివి యేసాధనసిద్ధి నొందితినో యట్టి పవిత్రనీతిని శిరసావహించి అల్పదర్శియు నీచుఁడును స్వార్థపరుఁడునగు బాదుశాహాయొక్క నిష్ఠురనీతికి విరోధముగ నేను గట్టికట్టితిని. అమితబలశాలియగు మొగలు సమ్రాటునకు విరుద్ధముగ నావంటి సంసారహీనుఁడును దుర్బలుఁడునగు ఫకీరుని యెత్తికోలు మత్తశుండాలముపై మశకపుపోటుగా భావింపనగు. కాని యెంతవఱకును నాభుజంబులఁ బ్రాణముండునో యంతవఱకు నీనాటివంటి పాపపుణ్యా సంగ్రామము

లందు నేను పాపులను శిక్షించుటకును సాధులను రక్షించుటకును నా ప్రాణమిచ్చి యుద్ధమును సేయుదును ఇదియే నాయిహలోక ధర్మము, ఇదియే పరలోకధర్మము, ఇదిగో నా యిష్టగురుదేవు లగు మహాత్ములవారి సత్యసనాతనధర్మోపదేశసారము

ఫకీరు మాటలు విని సభాసదులందఱును నిర్ఘాంతులును స్తంభితులు నైరి. బాదుశాహా క్రోధావేశముచే మాటలాడకుండ విచారించి నిష్ఠుర భాషణములు నిట్లనియె,—'వినవోయి కపటాచారీ, కాఫరుల కం టెను గాపాత్ముండ వగు నో ఫకీరు వేషధారీ! పాషండా! నీవు నేడు దుర్బుద్ధి పుట్టి మహమ్మదుల [illegible] పవిత్రనామము నుచ్చారణచేసి యీ యఖిల ముసల్మాను సభాసదుల చెవుల నపవిత్రము సేసితివి. ఈపవిత్ర మహమ్మదీయ రాజసింహాసనమునకు ఘోరతర అవమానమును గావించితివి. నీవు మా ముసల్మానుల వీరకిరీటముల హృదయమును జిచ్చుఁ బెట్టితివి. ఇందుచే నీకు హిందూస్థాన బాదుశాహా యిట్లు ప్రాయశ్చిత్తము విధించుచున్నాఁడు. రేపు ఉదయమున తలారును బిలిచి కత్తితో నీ పాపమయమగు ప్రాణము గోయించి మావన్మంది ముస ల్మానుల ప్రజలముందును సూకర పాదములపై పాఱ వేయించుట కుత్త రువు చేయుచున్నాను.

ఇట్లు బాదుశాహా ఇచ్చిన నిష్ఠురశాసనమును సభాసదులందఱును విని యాశ్చర్యపడిరి. ప్రధానమంత్రి దిలిమూరుఖాను లేచి నిలువఁ బడి చేతులు జోడించుకొని—'మహాప్రభూ! తమరీ వ్యక్తి ముసల్మా ననియు పైగా ఫకీరనియు మరచితిరి గాఁబోలు!' అనెను.

సమ్రాటుగ్రుడై కంపించుచు నిట్లు సెలవిచ్చెను,—'దిలిమూర్! తిన్నగా విను. ఏవ్యక్తి కాఫరును, ముసల్మానని గౌరవించునో యావ్యక్తి మరణదండనకర్హుఁడని ఖురానుశరీఫ్‌లో దస్తురబద్ధమై యున్నది.'

రాజపుత్ర మహారాష్ట్ర దుర్దాంతరాక్షసగణంబులు భయభ్రాంతులై మృతప్రాయులై పడియున్నారు తమ నగ్నబాలు ముకుళాసుసునైన కోట్ల కొలది హిందువులు మహాసర్పనీయు ... పైనీయున్నారు. అంతేకాక—"

కొరాని—కాదు కాదు నా సామ్రాజ్యమునకే సర్వనాశనమగుచున్నది. ఈ ఇచ్చకము లాడు అఫ్జుల్‌ఖానుని గొంతు నులిమి చచ్చేటట్లు తన్నుటకు—

ఈ మాట లనుచు చక్రవర్తి అఫ్జల్‌ఖానుని రొమ్ముమీద లాగి యొక్క తన్ను జోరుగా తన్నెను. దానికి వాడు నేలమీదపడెను. పిమ్మట చక్రవర్తి యిట్లు పలువరింపదొడంగెను—'ఓరీ నీచా! ఇక నోరు మూసుకొనుము. నీవంటి ఇచ్చకుల వేదాంతగాంభీర్యమునందే నేడు మొగలు సామ్రాజ్యము నిపాతలమునకు గూలినది. నా రాజనీతిజ్ఞతకు ఫలితము కనుచున్నది నేడు ఇరువది కోట్ల భారతీయులు నాగుండెలలో రక్తము పానము సేయుటకు యుత్సుకులై యున్నారు! ఓరిమూర్ఖుడా! ఇదియా నా రాజనీతిజ్ఞత! ఇరువది కోట్ల హిందువులను కత్తికిం గొట్టి నాశనము సేయం దలచితినే. ఇదియే నా రాజనీతిజ్ఞత! ఒక మహావీరజాతిని నేను గులాములను జేయం దలంచితినే. నా బాహుబలము వ్యర్థముగాను! అయ్యో! అయ్యో! ఈబాహుబలముచే నాదక్షిణహస్తమును తరుగ గొంటినే! అరే స్తోత్రపారకాన్వృతవాణీ అఫ్జల్‌ఖానా, నేను ధర్మావతారమూర్తినైనందుకిదిఫలితము! నావిశాల రాజ్యమంతను హాహాకారములు ప్రతిధ్వనించుచున్నవి. ఇదియేనాధార్మికతకుపరిణామము. నాప్రాణప్రియుడగు దారాను చంపితిని. తండ్రిని ఖైదు చేసితిని.'

బాదుశాహ చేతులుజోడించికొని కన్నులు నీరుగార్చుచు పైకి చూచుచు చెప్పదొడంగెను,—"రాజకులగురు మహారాజా! అక్బరు

చూచుచున్నాను. ఆయన నిప్పుడే యిచ్చటకు రాఁగలడు మీ రాయనను జూచినఁ జాల సంతోషింపఁగలరు. ఈబ్రహ్మసృష్టిలో నాయన యొక యద్భుతవ్యక్తి

కృషీ—ఆయన పే రిచ్చటనో వినియున్నాను. ఆమహాం ద్రాత నికి 'కాలాపహాడ'ని పేరుపెట్టినారు

దుర్గా—ఆయన కనుచుట కెత 'కాలాపహాడో' కార్యాగుండు కూడ నంత విచిత్రమైన మనిషి. ఆయన చాల కల్లకపటములు తెరు గనివాడు ఎవనితో నెప్పుడైన నేమైన నాలుగు మాటలాడినచో డా మాటకర్థ మాయనకే తెలియును కాని మాయన వీరత్వము మాత్ర మసాధారణము. మీరు మాని నాశ్చర్యపోవుదురు. అదుగో వచ్చుచున్నారు మనదగ్గఱకే వచ్చుచున్నారు మీకిప్పుడె తెలియఁ గలదు. మీతో నెప్పుడు తానామాటలాడునో చూతురు.

కృషీవలునకి ప్రత్యక్షమాయెను ఎల్లగొండవలె నున్నాడా మనిషి. నెత్తిమీద తలపాగా చుట్టుకొనుచు వచ్చుచున్నాడు. దగ్గఱకు వచ్చి బిగ్గఱగా నవ్వుచున్నట్లు పలుక నారంభించెను,—'దుర్గాదాసు! చెప్ప వేమి? ఇంతవఱకు చెప్పినదేమిటి? ఆతని చివఱకైనదా లేదా? రాజసింహుని తేజసింహుని ఇంత గొప్పయుద్ధమునకు సేనాపతులను జేసి మీ రెట్లు పంపించిరి? చివఱకు నేనుగూడ శరణు జొచ్చవలసి వచ్చునేమో. మంచిది, ఇంక నేమి మాలస్యము. సైన్య మెచ్చట నున్నది?''

దుర్గా—ఐదువందల గుఱ్ఱపుసవారులును వేయిమంది పదాతు లును మీకొఱకు వేచియున్నారు. మిగిలిన యిరువదివేలమంది సిపా యీలును తేజసింహునివెంట రఘునాథపురము వెళ్ళియున్నారు. జయపూరు జైసలుమీరులనుండి ఎంతమందియో సిపాయీలు రావలసియున్నారు. వీరుగాక చక్రవర్తిగారి కుమారుడు అక్బరు డెబ్బదివేల సిపాయీల

వైపు చూచి యిట్లనెను,—'మాతా! నీవు నీచుడును అంధకారి హృదయుడును అగు మానసింహుని యొద్దకు వెళ్లి ఇల్లు చేర్చుకొనుచున్నాను. 'దుర్గాదాసు రాథోడు నీలుగుణమును అర్పించియున్నాడు. వాడు డబ్బుకొనపడి నా హృదయము నమ్మకొనడు అట్టిగా నాకు ప్రాణమిత్రుడు'

ఈమాటలు వినగానే రాజపుత్రులు అందఱును ఒక్కసారిగా లేచి యిట్లనిరి,—'వీరదుర్గాదాసు! ఈమాటను యింతవరకు ఏల దాచిపెట్టియుంటిరి!

దుర్గా—ఇది చాల స్వల్పసంగతి, నేను నాకర్తవ్యమునే చేసితిని గాని యింత గొప్ప గౌరవింపదగిన దేమున్నది?

కేసరిసింహుడు దుర్గాదాసును గట్టిగా కౌగలించుకొని—'మీరు ధన్యాత్ములు' అనెను.

విజయ—మన మంగళమును అక్బరును చక్రవర్తిని చేసితిమి. ఇంక ఔరంగజేబు మనము ఢిల్లీపై దండెత్తిపోయి అక్బరును మొగలుసామ్రాజ్యసింహాసనముపై కూర్చుండబెట్టుదము. ఇంక నాలస్యము సేయ నవసరమేమి?

కేసరి—మీరేమి మరచిపోయినారా? మన సైన్యములో చాల భాగము సేనాపతులును ఔరంగజేబు ఉత్తరము చూడగానే పారిపోయినారు అదిచూచి అక్బరుసైన్యముకూడ ఢిల్లీకి తిరిగి పోయినది.

విజయ—అయితే మాత్రమేమి? అంకుశమో చిక్కియున్నది. మన మక్బరుపక్షము తీసుకొని ఔరంగజేబుతో యుద్ధము సేతము. అందుకొఱకే బూనుకొంటిమి కదా. మనము పారిపోయిన మన సైన్యమును తిరిగికూర్చుకొని ఢిల్లీపై దండెత్తుదము. అక్బరు! మీరు కూడ మాతోడ రండు. తప్పకుండ మిమ్మును ఢిల్లీసింహాసనముపై

గూర్చుండఁబెట్టుదుము. ఏల మాటలాడ రేమి? మొదలకుండ నిలుచుండెద రేమి? ఢిల్లీసింహాసన మెక్కఁగనే అన్నిటికంటె ముందేమి సేయవలెనో యెఱుగుదురా? ఎఱుగుదురనుకొనెదను. మీ రాయనెట్లు చేసియున్నాఁడో ఆలాగుననే మీరుకూడ చేయవలెను. మేము ఔరంగజేబును ఖైదుచేసి మీయెదుట హాజరుపెట్టెదము. అప్పుడు మీరు వానిని తీసుకొనివెళ్ళి చేతులును గాళ్ళును గట్టి యొక నిర్జనప్రదేశములో ఖైదుచేయవలెనని యాజ్ఞాపింపవలెను. ఔరంగజేబు తండ్రి షాజహాను నేఁడేండ్లు ఖైదులో నుంచినాఁడు. మీరు ఔరంగజేబును పదునాల్గేండ్లు ఖైదులో నుంచవలెను. అటుపిమ్మట దారావలె ఆతనిని యేనుఁగుపై వేయించవలెను. తరువాత షుజావలె మోతెజముకు ముక్కును చెవులును గోయించి పట్టణము నల్గువైపుల నూరేగింపవలెను.

దుర్గా——తమయాజ్ఞ ఎట్లైన నట్లు. ఇప్పుడు మాతృమందిరమునకు పోవుచుంటిని. పోయి తరువాత వచ్చిపోయిన సేనలను సేనాపతులను వెనుకకి కూర్చుకొని యుద్ధయాత్రకు బయలుదేరెదను.

దుర్గాదాసు అక్బరుయొద్దకు వచ్చి గౌరవమైన మాటలతో నిట్లనెను,——'కుమారా! కాలాంతకుని యొక్క నవ్వులాట మాటల కాగ్రహింపకుడు. ఆయన కల్లకపటములు తెలుసుకొనుఁడు. కాని యాయన స్వభావ మందరెఱుగుదురు. కులాసామీరు సమయానుసారము లేరు గదా. మీ రిప్పుడు భార్యాబిడ్డలతో లూనీనది యొడ్డుననున్న నా పర్ణకుటీరమునం దుండవచ్చును. అక్కడ దేకాంతముగ కాలము గడుపవచ్చును.

వఱకు శత్రువులతో యుద్ధము సేయుటతప్ప యింకొక విచారమును హృదయమున నెఱుగను. కాని నిన్ను చూచినప్పటినుండియు నా మనసు పిచ్చెత్తిపోయినది. అదిగో చూడు,—కోట్లకొలఁది క్షత్రియ వీరులు యవనయుద్ధయాత్రయం దుత్సుకులై నాకొఱకై యెదురుచూచు చున్నారు. ఇట్టియెడ నొక్కసారి పల్కుమా అంబాలికా! నీవు నా దాన వయ్యెదవా? నీ మాట వినిన నా కానందమై యా వీరుల వెంటఁబోయి యవనుల నురుమాడెదను. లేనియెడ ఇప్పటికైన నీకు దయ రానియెడ నా హృదయమునుండి నాపై యాశ నూడఁబెఱికి పాఱవేసి వీరధర్మమునకు శాశ్వతముగా సెలవిప్పించి పాఱవేసెదను. అంతేకాక—అని చెప్పఁబోవుచు యువరాజు మాట యాపి భూమివంకఁ జూచుచుండెను.

అంబాలిక అభిమానపూర్వకముగ,—'అంతేకాక యేమిటి?' అని ప్రశ్నించెను.

యువరాజు ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను.—'అంతేకాని చెప్పమంటావె దవా? ఒక పైశాచిక ప్రతిజ్ఞ పట్టఁబోవుచున్నాను వినెదవా? చెప్పుటకు నాలుక యూగులాడుచున్నది. నాకు పిచ్చి యెక్కినది. పిచ్చివానికి లజ్జెక్కడిది? ఉన్మాదునికి ఆత్మాభిమానమేమి? మంచిది విను రాజనందినీ! నా ప్రతిజ్ఞయేమో విను. నేటి కొక్క సంవత్సరములో నిన్ను యవనపిశాచముల యొడిలో బారవేసెదను. ఈ సువర్ణపారిజాతమును నందనవనమునుండి పీకి నరలోకమునఁ బాఱవేసెదను.'

ఈ మాటలు పల్కునపుడు యువరాజు కేసరిసింహుడు తన సుందరవీర మూర్తిత్వమును గోలుపోయి కాలసర్పమూర్తిత్వమును గైకొనిన సంబరరాజకుమారి కాశ్చర్య మింతకంటె యెక్కువ కల్గునా? ఆమె యొక్కింతతడవు నిర్ఘాంతపోయి కేసరిసింహుని ముఖమండలమును దదేకదృష్టితోఁ జూచి యిట్లనియె,—'ఇది కేవలము

ద్రోహము క్షత్రియరాజకులమునకా! ఇది కేవలము ద్రోహము. నేను స్వప్నమందైనను ఇట్లనుకొనలేదు. త్రిదివధామమున పిశాచ ముద్భవించునా? ఏ మహాకవియొకనాడు చెప్పుచున్నాను. నాకును నీకును వివాహ మెన్నడును జరుగనేరదు.

కేసరిసింహబలుడు శీఘ్రముగ నా మండలియొద్ద కరిగి,—'నాకొఱకు మీరు నిరీక్షింపనక్కరలేదు. మీరాజ్యములు దేరిపొండు. నాకు వేరొకచోట పనియున్నది' అనెను.

ఆరోజు సాయంసమయమున కేసరిసింహబలుడు యవన శిబిరమునకుంజేరి సేనాపతి యుస్ఫుల్ ఖానున కభివాదములు సల్పెను.

## ౬

### రత్నబంధనము

లూనానదీతీరమున దుర్గాదాసుని యేకాంతభవనమందు దుర్గాదాసును చక్రవర్తి కిరీటకుమారుండగు నక్బరును గూర్చుండి మాటలాడుచుండిరి.

అక్బరు——సేనాపతీ! నా భార్యతోడను బిడ్డతోడను జెప్పియుండలేదు, చాలదినములనుండి మనము దక్షిణదిశ కరుగుచున్నామని; ఒకవేళ నిదానముగ జన్మకే వెడలుట యగునేమో. కొన్నిదినములు మీతో నుదయపురమందిరమున నుండుదుమనియే వారి యభిప్రాయము. కాని నాహృదయ మపరిమితముగ వ్యాకులపడుచున్నది. నేను మరల భార్యాపుత్రులను జూచుట కదృష్టభాగ్యమున్నదో లేదో తెలియదు. మంచిది మీరేమి స్థిరపరచితిరి? ఇక్కడనుండి బయలుదేరు టెప్పుడు?

దుర్గా——మహారాణి యరుంధతీదేవి యిన్నిదినముల, పిమ్మట

గుర్గాందాసు నవ్వుచు చాందుబీబీ చేతికి మఱిరెండు రాఖీ లిచ్చెను. ఆ రెండు రాఖీలను చేతఁబట్టుకొని చాందుబీబీ అజితుభుజము మీఁద చేయివేసి యంతఃపురమున కేగెను.

## ౧౦

### దేశబహిష్కారము

గోలుకొండకోటయం దంతఃపురమున నొకగదిలో నొక యేడేండ్లబాలిక తాళమువేయుచు నొక పాటపాడ నారంభించెను—

కులవర్గములను దలఁపగ నేలా?
ధనహీనకృషీవలు డనుకేలా?

దాని చుట్టును నిలిచియున్న కొంతమంది స్త్రీ లాగీతమునువిని నవ్వుకొనుచుండిరి. ఒక్కతె యులుకెత్తిపోయి చేతితో బాలిక నోరు మూసి 'పిచ్చిపిల్లా! అంబాలిక వింటుంది కొంపతీసి"

అంబాలిక గదిప్రక్కనిలిచి వినుచున్నదని యా స్త్రీ లెరుఁగరు. ఆమె విలాసకుమారితోఁ గలిసి యిచ్చటికే వచ్చుచున్నది. ఈ సమయములో గీతమువిని యామెతో నిట్లనియెను,—'నీకు నమ్మకము లేక పోయిన, సఖి యీ పాటవిను ;—ఈ పాట నా మీఁద నే కట్టినారు. ఇక్కడ నిలువఁబడి కొంచెమువిను ; చూడు నా సంగతి ఎంతమంది ఎత్తుకొని హాస్యము చేయుచున్నారో. మహారాణీగారు నాడు కృషీవలునికి దండ వేయుమన్నప్పటినుండియు నందఱును నా మాట యెత్తుకొని యెల్లరిసేయుచున్నారు. ఎగతాళైపోయింది బ్రతుకు!"

విలాసకుమారి—నీ కీమాటలను లక్ష్యముచేయ నవసర మేమి? వెళ్ళుదమురమ్మా, పద.

పరమశత్రువు. నిశ్చయముగాఁ దెలిసికొనుము, అయిన మన పుణ్య వ్రతము లందవశ్యము సాయపడఁగలడు.'

ఈసంభాషణ జరుగుచుండ నరాత్తుగఁ గొంచెము దూరమున వివిధవాయిద్యముల నాదమును బహుసంఖ్యాజనుల కోలాహలమును వినవచ్చెను.

దుర్గా—ఇదియేమి? నేఁడిట్టి విషాదసమయమున నానంద కోలాహలము వినవచ్చుచున్నది. !

ఫకీరు నవ్వుచు నిట్లు బదులుచెప్పెను,—'వత్సా! మనము బహుదినములనుండి నవజీవన సంగ్రామముయొక్క విభీషణసమయ రక్తపు తరంగభూమి సంబంధియు విషాదభీషణాభినంబులచే చూచుట కలవాటుపడితిమి తమ్ముఁడా రమ్ము. కడపటికొకసారి నేఁడు ఈ ఆనందోత్సవమునందు పాల్గొందము.

అగణితజనానంద కోలాహలమును వివిధవాద్య గంభీరనాదములును గజాశ్వపదాది ధ్వనులును ఫకీరుని మధురానందమయ కంఠస్వరమును విలీనము చేసుకొనెను విజయసాలుఁడు కుమార అమరసింహునిఁ జేయుపట్టుకొని పయనముగా వచ్చి ఫకీరుకు నమస్కరించి దుర్గాదాసుతో నిట్లు పలికెను,—' ఈయనెవరో మీకు తెలియునా? కృషీవలునినుండి యుద్భవించిన రాజకుమారుఁడు. ఓరెప్పుడు నిట్టి చిత్రము నెరిఁగి యుండరు '

## ౫

### తోరణ ప్రవేశము.

నేఁడు వైరాగ్య వ్రతావలంబకులగు సన్యాసులకు శాంతిమయాశ్రమమగు రాధాశ్యాముని ప్రేమ నికేతనమగు నాథద్వారము ఒక క్షణ

